

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం, 30 ఆగస్టు 2025

8 పేజీలు




## ప్రభుత్వ ప్రోత్సాహకాలతో... మహిళలు వ్యాపార,పారిశ్రామికవేత్తలుగా

# ఎదగాలి



**- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : ప్రతి మహిళ వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, రక్షణలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఉదయం స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ హాలులో ఐసిడిఎస్ విభాగం మహిళల సంక్షేమం, భద్రత, హక్కులు అంశాలపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, మహిళా కమీషన్ చేపడుతున్న వివిధకార్యక్రమాలనువివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత,రక్షణ కేవలం ప్రభుత్వం, పోలీసులు ఒక్కరిదే బాధ్యత కాదని సమాజంలో ప్రతి ఒక్కరూ ఈబాధ్యత స్వీకరించేందుకు ముందుకు రావాలనికోరారు. ప్రభుత్వం ఎన్ని వనరులు కల్పించినా, పోలీస్ విభాగం ద్వారా శక్తి యాప్, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ వంటి ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా, మహిళలపై అక్కడక్కడా లైంగిక వేధింపులు, దాడులు ఇంకా జరుగుతునే ఉన్నాయని, అవగాహన లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి చోటా, వేసవి సెలవుల్లో కూడా కిశోర వికాశం వంటి కార్యక్రమాల ద్వారా గుడ్ టచ్, బాడ్ టచ్, పోక్సో, పోస్ తదితర చట్టాల గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. మహిళా కమీషన్ ద్వారాఈఅవగాహనా కార్య క్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా మరింత విస్తృతంగా చేపడుతున్నాం. మహిళల రక్షణ దిశగా కమీషన్ చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలనిస్తున్నాయని, ఇటీవల వెలువడిన జాతీయ స్థాయి స్వర్వేలో వైజాగ్ నగరం దేశంలో బాలికలకు అత్యంత

తరువాయి 2లో..

## డబ్బులు వసూలు చేస్తే

# కఠిన చర్యలు

**-డా.ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకం అమలు సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : డా.ఎన్‌టిఆర్ వైద్యసేవా పథకంలో లబ్ధిదారులందరికీ పారదర్శకంగా ప్రయోజనాలు చేరేలా నెట్‌వర్క్ ఆసుపత్రులు మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నెట్‌వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులతో జిల్లా స్థాయి డిసిప్లనరీ కమిటీ సమావేశం నిర్వహించి, ఐవీఆర్ఎస్, ఆర్టిజియస్ ద్వారా రోగుల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ నివేదికలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ,ఈపథకంలో కల్పించిన సేవలకు అదనంగా ఎటువంటి వసూళ్లు చేయరాదని, అక్రమ వసూళ్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పథకం కింద రోగులకు పరీక్షలు, చికిత్స ఉచితంగా అందించడంతో పాటు, ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టు హెల్త్ స్కీమ్ కింద ఉద్యోగులు, జర్నలిస్టులకు కూడా ఉచిత వైద్యం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలని, ఒకే ఆసుపత్రిపై పునరావృత ఫిర్యాదులు రాకూడదని అన్నారు.

తరువాయి 2లో..

## స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్

**- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



**శంఖవరం,మేజర్‌న్యూస్** :శంఖవరం మండలంలోని అన్నవరం వన్‌రిసార్ట్స్‌లో, ఎన్డీఏ కూటమి మహిళల ఆధ్వర్యంలో 'సూపర్ సిక్స్ -సూపర్ హిట్' విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సత్యప్రభ స్వయంగా ప్రత్తిపాడు నుండి ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి అన్నవరం శ్రీ సత్యదేవ శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వన్ రిసార్ట్స్‌లో జరిగిన విజయోత్సవ సభలో ప్రసంగిస్తూ,రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

తరువాయి 2లో..

## పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

**- ఐటీడీఏ పివో కట్టా సింహాచలం**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి సంబంధించిన ప్రహరీ గోడ, డ్రైనేజీ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అదేశించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ, డ్రైనేజీ పనులు ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రహరీ గోడ, డ్రైనేజీ కళాశాల ప్రాంగణంలో లేదని, కళాశాలకు



తరువాయి 2లో..

## పింఛన్ల పంపిణీకి పటిష్టమైన

# చర్యలు తీసుకోవాలి..





**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం,మేజర్‌న్యూస్** : ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి పటిష్టమైన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఎంపీడీవోలను నియోజకవర్గం ప్రత్యేక అధికారులను తాసిల్దార్లను ఆదేశించారు.శుక్రవారంస్థానిక కలెక్టరేట్ నుండి 22 మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్లు, మండల నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ, భారీ వర్షాలు వరదలను ఎదుర్కొనేందుకు సన్నద్ధత చర్యలపై దిశానిర్దేశంచేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈనెల30వ తేదీ శనివారం బ్యాంకుల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును విత్‌డ్రా చేస్తూ శనివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు ఫీల్డ్ ఫంక్షనరీస్ మీద నమ్మకంతో నిధులు భద్రపరుస్తూ సోమవారం ఉదయాన్నే యధావిధిగా గత మాసంలో ఏవిధంగా అందరికీ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీచేశారో వారంద రికీ పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ల పునఃవిచారణ చేయాలని సూచించిందని అయితే ఆ ప్రకారం జిల్లాలో సుమారు 32 వేల మంది దివ్యాంగులు 13 శాతం ఉన్నారని వీరికిప్రస్తుతం మాసంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పింఛన్లు అందు తాయని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా

తరువాయి 2లో..

# పింఛన్ల పంపిణీకి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి..

మొదటిపేజి తరువాయి

సుమారు 27క్యాటగిరీలలో రూ.101కోట్లు సంబంధిత ప్రజాప్రతినిధుల అందుబాటుకు అనుగుణంగా వారి సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు పింఛన్ల పంపిణీలో కోత విధించారనే ఫిర్యాదులు రాకుండా చూడాలని అధికారులు సూచించారు. గోదావరి నదికి మరలా వరదలు ఉధృతమయ్యే అవకాశంఉందని రేపటికి ధవలేశ్వరం వద్ద మొదటి హెచ్చరిక వెలువడే అవకాశం ఉన్నదని ఈ నెల 31 సాయంత్రానికి రెండో హెచ్చ రిక వేలువడే అవకాశాలు ఉన్నాయన్నారు. గత పది రోజులలో వరదలు భారీ వర్షాల పట్ల ఏ విధమైన చర్యలు తీసుకున్నారో అదే స్థాయిలో మరల సన్నద్ధత చర్యలను చేపడుతూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. వరద హెచ్చరికలకు అనుగుణంగా లోతట్టు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆస్తి ప్రాణ నష్టాలకు ఆస్కారం లేకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముంపు లోతట్టు ప్రాంతాలలో రోడ్లు క్రాసింగ్ వద్ద బోట్లు ఏర్పాటు చేయాలన్నారు. సెప్టెంబరు మూడు నాలుగు తేదీలలో వినాయక నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహిస్తారని ఉత్సవ కమిటీలు ముందుగా సూచించిన నిమజ్జన ప్రాంతాలలో ఉత్సవ విగ్రహాలను బట్టి క్రేన్లు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా వ్యవహరించాలని సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు వరదలు ప్రవాహం ఎక్కువగా ఉన్న దృష్ట్యా మరింత జాగరూకతతో నిమజ్జన ఘట్టాల వద్ద వ్యవహరించి సజావుగా నిమజ్జనాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.మాధవి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవ వర్మ, డిఆర్‌డిఏ పిడి గాంధీ, డిఎం అండ్ హెచ్ఓ ఎం.దుర్గారావు,ఆర్డబ్ల్యూఎస్ డీఈ పద్మనాభం పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్

మొదటిపేజి తరువాయి

హామీని నిలబెట్టినందుకు ఎన్డీఏ ప్రభుత్వానికి మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. మహిళా సాధికారతే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 'స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం' రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ హిట్ అయిందని, మహిళల ముఖాలపై కనిపిస్తున్న ఆనందమే దానికి నిదర్శనం, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుంది అన్నారు. మహిళలు ఎన్డీయే కూటమి ప్రభుత్వం నకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోస్ట్ కార్డులు వ్రాశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, శ్రేణులు, మరియు మహిళలు పాల్గొన్నారు.

# 31న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెన్నికోయిట్ క్రీడాకారుల ఎంపిక




కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక ఈనెల 31 న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మండపేటలో జిల్లా టెన్ని కోయిట్ అధ్యక్షురాలు అప్పసాని కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కోశాధికారి ఎస్.ఎం.రామారావు తెలిపారు. సబ్ జూనియర్ జూనియర్ మరియు సీనియర్ మూడు విభాగాలకు సంబంధించి టెన్నికోయిట్ క్రీడాకారులు ఎంపిక నిర్వహిస్తున్నామన్నారు. నియమ నిబంధనలను ఆయన వివరించారు. సబ్ జూనియర్ విభాగం 1-1-2011 తరువాత పుట్టి ఉండాలి, జూనియర్ విభాగం 1-1-2007 తరువాత పుట్టి ఉండాలి. పాల్గొనే క్రీడాకారులు మీ వయసు ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డ్, ప్రాపెర్ యూనిఫామ్ తో హాజరు కావలసిందిగా కోరారు. ఈ క్రీడల్లో గెలుపొందినవారు సెప్టెంబర్ నెలలో మండపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి టెన్నికోయిట్‌లో పాల్గొంటారు అని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కోశాధికారి రామారావు తెలియజేశారు. ప్రతిభను బట్టి అక్టోబర్ నెల 8 నుండి 12వ తేదీ వరకూ ఉత్తరప్రదేశ్ నోయిడాలో జరగనున్న జాతీయస్థాయి టెన్ని కోయిట్ పోటీలకు ఎంపిక అవుతారని జిల్లా టెన్నికోయిట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 9705551345 నెంబర్‌లో సంప్రదించవలసిందిగా కోరారు.

# తెలుగు భాష సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ అన్నారు. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులకు తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వసుధ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మన భాషను గౌరవంగా కాపాడుకోవాలని సూచించారు.

మేజర్ ధ్యాన్ చంద్ జయంతి రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పి.వీరభద్రరావు, వైస్ ప్రెసిడెంట్ కె.కిరణ్ కుమార్, సెక్రెటరీ కె.చక్రపాణి, ట్రెజరర్ ఎస్.ఆర్.వి.వి.బ్రహ్మయ్య, పూర్వ విద్యార్థుల టీచర్ విశ్వరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన చక్రపాణి మాట్లాడుతూ ఆటలు వాటి ప్రాముఖ్యత గురించి, కళాశాల అభివృద్ధికి మనం ఏవిధంగా కృషి చేయాలో తెలియపరిచారు. విశ్వ రాజు మాట్లాడుతూ ఆటల్లో అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.




కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వసుధ మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. వ్యాయామ ఆధ్యాపకులు కె.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఆటలు వ్యక్తి యొక్క అభివృద్ధికి ఎలా సహాయ పడగలవో, ఆటలు మనసుకు మానసిక ప్రశాంతతను ఇస్తాయని, ఆట యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియపరిచారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా గత నాలుగు రోజుల నుంచి విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాట్మెంటన్ వంటి పోటీలు నిర్వహించి అందులో గెలుపొందినవారికి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకులైన ఎస్.ఆర్.బి.చక్రవర్తి,శివ కుమారి, మాణిక్యరావు, భరత్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నేషనల్ స్పోర్ట్స్ డే ను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలతో...
# మహిళలు వ్యాపార,పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మొదటిపేజి తరువాయి

భద్రమైన నగరాల్లో ఒకటి గాపేర్కొనడం మనందరం ఆనందించే అంశమన్నారు. కేవలం వైజాగ్‌నగరమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రతి ఊరిని ఆడ పిల్లలకు భద్రమైనదిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా మహిళా కమీషన్ పనిచేస్తోందని, ఇందుకు అందరి సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎన్జిఓ సంస్థలు మంచి విద్యా, మార్కుల సాధనతో పాటు, సమాజంలో భద్రంగా ఏలా ఉండాలనే అంశంపై ఆడపిల్లలు అవగాహన కల్పించాలని, అలాగే మగపిల్లలు బాలికలు, మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించేట్లు నైతిక శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆడబిడ్డలు, మహిళలపై అకృత్యాలు జరిగినపుడు, వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేసేదంకు బాధితులు ముందుకు రావాలని, రిపోర్టింగ్ పెరిగి నేరస్తులకు శిక్షలు పడితే, నేర ప్రవృత్తి కలిగినవారికి వణుకు పుట్టించే గట్టి హెచ్చరికలుగా నిలుస్థాయని, లింగ పరమైన నేరాలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఎక్కువ మంది మహిళలు బయటికి వచ్చి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని, తద్వారా మహిళా సాధికారత మరింత పెరిగి, రాష్ట్ర అర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భూమిక వహిస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ,ప్రోత్సాహాలను మహిళులు సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు.

# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

మొదటిపేజి తరువాయి

డిశ్చార్జ్ సమయంలో కనీసం పది రోజుల మందులు ఇవ్వడం,133 రోగాలకు అవసరమైన మందులు ఒక సంవత్సరం పాటు ఉచితంగా ఇవ్వడం తప్పనిసరి అని చెప్పారు. ఆసుపత్రుల్లో తగినంత డాక్టర్లు, నర్సులు ఉండేలా చూసుకోవాలన్నారు. శుభ్రత పాటించి రోగులకు పోషకా హారంతో కూడిన ఆహారం అందించాలన్నారు. డెంటల్ ఆసుపత్రులు ప్రీమియం ఇంప్లాంట్స్ కోసం ఎటువంటి అదనపు వసూళ్లు చేయకుండా, పథకం ప్రకారం సేవలుఉచితంగానే అందించాలన్నారు. మార్గదర్శకా లను పాటించని ఆసుపత్రులపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ పద్మశ్రీ, డా.ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ పి.ప్రియాంక, నెట్‌వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

ప్రహరీ గోడ, డ్రైనేజీ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రహరీ గోడ, డ్రైనేజీ పనులు పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. కృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**మార్ట్ పరిశీలించిన ఐటీడీఏ పివో..** రంపచోడవరం యూనియన్ బ్యాంకు ప్రక్కన మహిళా సంఘాలతో నిర్వహిస్తున్న మహిళా మార్ట్ ను శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పరిశీలించారు. మహిళా మార్ట్ ఎంత వ్యయంతో నిర్వహిస్తున్నది, అదేవిధంగా మహిళా మార్ట్ ద్వారా మహిళా సంఘాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.

**విద్యుత్ వినియోగదారులకు అద్దె :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు 200 చదరపు అడుగుల ఇంటి స్లాబులో స్థలం ఇచ్చినవారికి ప్రతి నెల 200 రూపాయలు చొప్పున అద్దెగా చెల్లించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు వారి నివాస గృహాలు స్లాబ్ పై సోలార్ ప్లేట్లు అమర్చుటకు అంగీకరిస్తే ఏపీఈపీడీసీఎల్ వారి నుండి ప్రతి 200 చదరపు అడుగులకు ప్రదేశానికి నెలకు 200 రూపాయలు చొప్పున అద్దె చెల్లిస్తారని, అదేవిధంగా వారు ప్రస్తుతం పొందుతున్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సబ్సిడీని యధావిధిగా కొనసాగిస్తారని ఆయన తెలిపారు.

సోలార్ ప్లేట్లు ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా అంగీకరించిన గృహాల యజమానులు ఇంటి స్లాబులలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఏపీ ఈపిడీసీఎల్ రంపచోడవరం కార్యాలయంలో సంప్రదించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూచించారు.

# విద్యుత్ వినియోగంపై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- పరిష్కార వేదికలో ఫిర్యాదులు స్వీకరణ**

**- సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ - డాక్టర్ బి.సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగంపై స్థానిక కళాశాల విద్యార్థులకు సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో శుక్రవారంఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి.జి.ఆర్.ఎఫ్) తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ గంపచోడవరం డివిజన్కు చెందిన రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయములో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. అల్లూరు జంక్షన్ నుండి వట్టిగడ్డ రిజర్వాయర్ కాలువ వరకు ఉన్న విద్యుత్ స్తంభాలు పాడై ఒరిగి పోవడంతో వైర్లు కిందకి వేలాడుతూ ప్రమాద బరితంగా ఉన్నాయని టిడిపి నాయకులు ముప్పన మోహన్ కుమార్, వార్డ్ మెంబర్ వెత్సం పులి, అలానే శాంతినగర్ లో విద్యుత్ సక్రమంగా ఉండటం లేదని వైసిపి నాయకులు కనిగిరి దుర్గా ప్రసాద్ పిర్యాదు చేశారు. జడ్డంగిలో ఒకే ఫీడర్ పై 70 గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందని ఫీడర్ మరమ్మత్తులకు వస్తే ఆయా గ్రామాలు అంధాకారంలో ఉంటున్నాయని మరో ఫీడర్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు కోరారు. అలానేవిద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. విద్యుత్ సమస్యల పరిష్కరానికి సి జి ఆర్ ఎఫ్ ను ఎలా సంప్రదించాలి అలానే విద్యుత్ భద్రత, సౌర విద్యుత్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సమావేశమునకు (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్ డా. బి. సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు యస్. రాజుబాబు, స్వతంత్ర సభ్యులు యన్. మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. గాబ్రియేల్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ యల్ సిహెచ్ పాత్రులు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. గోపాలకృష్ణ పాల్గొని పలు విద్యుత్ సమస్యలు గురించి వివరించారు. ఈ సమావేశంలో రాజవొమ్మంగి ఏఈ కొంగర అబ్బాయి దొర, జెఈ లు శ్రీ పోలేశ్వరరావు, సుదర్శన్ , యల్ఐ వీరబాబు, విద్యుత్ సిబ్బంది వున్నారు.

# పెద్దాపురం మండలంలో 39,091 స్మార్ట్ కార్డ్లు పంపిణి

**- ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా - తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో ప్రజాపంపిణి వ్యవస్థలో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల బదులుగా సాంకేతికతతో కూడిన స్మార్ట్ కార్డ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. పెద్దాపురం మండలం, పట్టణంలో సుమారు 39,091 స్మార్ట్ కార్డులు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చాయని, వీటిని త్వరలో ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని, తహశీల్దార్ తెలిపారు. పంపిణీ అనంతరం స్థానిక వీఆర్వోలు, రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఈ స్మార్ట్ కార్డ్లను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు.

## రాయితీపై సూర్యగర్ యోజన యూనిట్లు : రవిచంద్ర



సామర్లకోట, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని అందిస్తున్నట్లు కన్వీనర్ రవిచంద్ర తెలిపారు. శుక్రవారం సామర్లకోటలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన శిబిరం నిర్వహించారు. త్రికేవీ విద్యుత్ పవర్తో ఈ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్ కంటే జగదీష్ మోహన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం

**ఏలేశ్వరం,మేజర్న్యూస్ :** తెలుగు భాష ఉన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత అన్నారు. ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగ ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.సునీత అధ్యక్షత వహించారు. తొలుత గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం, గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాష కు చేసిన కృషిని విద్యార్దులకు వివరించారు. తెలుగు, భారత దేశంలో ఎక్కువగా మాట్లాడే ద్రవిడ భాష అని ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల రాజ భాష. త్రిలింగ పదము నుంచి తెలుగు పదం వెలువడిందని, తెనె వంటిది కనుక తెనుగు అంటారని, తెన్ అంటే దక్షిణము, దక్షిణ దిక్కు నకు చెందిన భాష తెనుగు, అదే తెలుగుగా మారిందని, క్రీస్తు పూర్వం 400 నాటి శిథిలాలలో తెలుగు భాష ఉండడాన్ని బట్టి తెలుగు చాలా ప్రాచీన భాష అని, తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న తెలుగు కవి, వ్యావహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకుంటామని, ఆయన భాషను గ్రాంథికం నుంచి ప్రజలు మాట్లాడే వాడుక భాషలోకి మార్చడానికి ఎంతగానో కృషి చేశారని, ఈ దినోత్సవం తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవించడానికి,భాషను ప్రోత్సహించడానికి మరియు తెలుగు ప్రజలలో భాషా చైతన్యాన్ని పెంపొందించడానికి అంకితం చేయబడుతుందని అన్నారు. పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్, హిందీ భాషలు తప్పకుండా



నేర్చుకోవాలని గాని తెలుగు భాషకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగులో సంభాషించాలని, భావి తరాలకు తెలుగు భాషను అందించేందుకు వారదులుగా ఉంటూ తెలుగు గొప్పతనాన్ని, ఔనత్యాన్ని కాపాడుతూ తెలుగు భాష పై పట్టు సాధించాలని విద్యార్దులకు సూచించారు. తెలుగు విభాగ అధ్యాపకులు పుష్ప తెలుగు భాష ప్రాధాన్యత, గొప్పతనం గూర్చి తెలియజేసారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్దులకు హేమ వేంకట దుర్గకు ప్రథమ బహుమతి, నవీన్కు ద్వితీయ బహుమతి, సి.చరణ్కు తృతీయ బహుమతి ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమలో వైస్ ప్రిన్సిపాల్ కే.వెంకటేశ్వరరావు, ఎం ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రయాగ మూర్తిప్రగడ, అధ్యాపకులు వి.రామ రావు,కే.సురేష్,శివ ప్రసాద్, మదీనా, శ్రీలక్ష్మి, వీరభద్రరావు, బంగార్రాజు, కుమారి రోజలిన, సతీష్,రాజేష్ అధ్యపకేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు బాషా దినోత్సవం



**కాజులూరు, మేజర్ న్యూస్ :** పల్లిపాలెం ప్రభుత్వ పాఠశాల, రత్న ప్రభ గ్రంథాలయం వారి సంయుక్త నిర్వహణలో తెలుగు భాషా దినోత్సవం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఘనం గాజరిగింది. ఈ సందర్భంగా కవుల, సంస్కర్తల, భాషా సేవకుల నూట అరవై చిత్రపటాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. పల్లిపాలెం ఊరంతా తెలుగు భాషకు జేజేలు పలికారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీరా సాహెబ్ గారి అధ్యక్షతన జరిగిన సభలో మధునాపంతుల సత్యనారాయణ మూర్తి భాషను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాల తెలుగు పండితుడు ఓలేటి బంగారేశ్వర శర్మ తాను పాఠశాలలో చేస్తున్న భాషాభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. రత్న ప్రభ గ్రంథాలయం తరఫున మధునాపంతుల విజేతలందరికీ బహుమతులు, యోగ్యతా పత్రాలు బహూకరించారు . ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, భాషాభిమానులు పాల్గొన్నారు. పంపన పవిత్ర అనే ఎనిమిదవ తరగతి విద్యార్థిని అద్భుతమైన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. అటు వక్తృత్వం లోనూ ఇటు వ్యాసరచన లోనూ ప్రథమ బహుమతి పొంది విజేత గా నిలిచింది.

# వృద్ధ తల్లితండ్రుల సంరక్షణ విస్మరిస్తే చర్యలు

**- ఆర్డీఓ కె.శ్రీరమణి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్:** వృద్ధ తల్లితండ్రులు సంరక్షణ, బాధ్యత పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి హెచ్చరించారు. వృద్ధ తల్లితండ్రులు మరియు వయోవృద్ధుల సంరక్షణ, పోషణ, సంక్షేమ నియమావళిపై ఆమె తెలుపుతూ ప్రతీ పౌరుడుపై వారి తల్లితండ్రుల పోషణ చూడవలసిన బాధ్యత ఉందని ఆమె అన్నారు. చాలా కుటుంబాలలో నేటికి వృద్దులు నిర్లక్ష్యానికి, అగౌరవానికి, అభద్రతకు గురవుతున్నారని, చట్టం కల్పించిన హక్కులు వారు పొందేలా, అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు. సెక్షన్ 23 ప్రకారం పిల్లలకిచ్చిన ఆస్తిని తిరిగి తీసుకునే అధికారం వృద్ధ తల్లితండ్రులకు ఉందన్నారు. సెక్షన్ 24 ప్రకారం సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే 3 నెలల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధించడం జరుగుతుందని, అలాగే వయోవృద్ధులు, కార్యాలయంకు వచ్చిన తరుణంలో వారికి సరైన మార్గదర్శనం చేయాలని ఆమె సూచించారు. పెద్దాపురం డివిజన్లో ఇప్పటివరకు 6 కేసులకు సంబంధించి పరిష్కారం చేసినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**


**- అనపర్తి ఎస్సై శ్రీను నాయక్**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, వినాయక నిమర్జన కార్యక్రమము ఎవరికి ఇబ్బంది లేకుండా నిబంధన ప్రకారము నిర్వహించుకోవాలని, నిబంధనల అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అనపర్తి ఎస్ఐ శ్రీను నాయక్ అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో మేళ తాళాలు, భాజా భజంత్రీలు తదితర సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని నిమర్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని, అధిక సౌండ్స్తో డీజేలు, అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్స్లు, డాన్స్ బేబీ డాన్స్లు తదితర చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించరాదని, అట్లు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పెన్షన్లు అందజేస్తాం

- జిల్లా టిడిపి దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర
- ఈనెల 30వ తేదీ శనివారం దివ్యాంగులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిల్ పంపిణీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర మీడియాతో మాట్లాడుతూ. అర్హులైన దివ్యాంగులు ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని.. పింఛను అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టంచేశారు అని అన్నారు. వైసీపీ హయాంలో చాలా మంది అనర్హులకు పింఛన్లు ఇచ్చారని.. దీనివల్ల అర్హులకు నష్టం కలుగుతోందని అన్నారు. ఏ ఒక్క అర్హుడికి నష్టం జరుగకూడదంటే.. అనర్హులను తప్పించాల్సి ఉందని చెప్పారు. అనర్హులను గుర్తించే ప్రక్రియలో ఎక్కడైనా లోపాలున్నా.. అధికార యంత్రాంగం పొరపాట్లు చేసినా.. దానిని గుర్తించి సరిదిద్దే బాధ్యతను టీడీపీ యంత్రాంగం తీసుకుంటుందని పిలుపిచ్చారు. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్న వారికి నోటీసులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి పింఛను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. దీనిపై ఆ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాల పునాదుల మీద రాజకీయం చేస్తోందన్నారు. 'వైసీపీ తప్పులు చేస్తూ.. వాటిని ఎదుటివారిపైకి నెడుతోంది. దీన్ని మనం సమర్థంగా తిప్పికొట్టాలి. దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనైనా.. గతంలో ఏ ప్రభుత్వాలైనా.. ఈ స్థాయిలో పింఛన్లు ఇచ్చాయా అని వైసిపి ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన 3000 ఇచ్చిందని ఒక్క రూపాయి కూడా దివ్యాంగులకు పెంచలేదని ఆయన తీవ్రంగా వైసిపి పై మండి పడ్డారు. ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాలు ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని అర్హులైన దివ్యాంగులు ఎవరైనా ఉంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని అప్పన్న దొర అన్నారు.

## కానూరు అగ్రహారం గ్రామంలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆదేశాలతో ఆగస్టు 29వ తేదీ శుక్రవారం కానూరు అగ్రహారం గ్రామంలో. కూటమి ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు మరియు కొత్తగా వివాహమైన వారికి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించడం జరిగింది.ప్రజలకు రేషన్ సరకులు అందించేందుకు ఏటీఎం కార్డుతరహాలో,రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉన్న ఆధునిక స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం రూపొందించింది. ఇందులోని ప్రత్యేకత క్యూఆర్ కోడ్ ు దీన్ని స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు అన్నీ తక్షణం తెలుసుకోవచ్చు. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ పొందే సదుపాయం కూడా కల్పించారు.ఈ కార్యక్రమంలో కానూరు అగ్రహారం గ్రామ సచివాలయం అధికారులు మరియు కూటమి నాయకులు రేషన్ డిపో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నడిపల్లికోట, నడిపల్లి గ్రామాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** నడిపల్లి గ్రామ సచివాలయ పరిధిలోగల నడిపల్లి కోట, నడిపల్లి గ్రామాలలో ఆగస్టు 29వ తేదీ శుక్రవారం స్మార్ట్ డిజిటల్ రైస్ కార్డులను పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్మార్ట్ డిజిటల్ రైస్ కార్డుల పంపిణీ లో గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు, కూటమి నాయకులు చిట్టూరి వెంకటనారాయణ, బూరుగుపల్లి శ్రీరాములు, పూల సత్తిబాబు, గేదెల అంజిబాబు రెండు గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు. రేషన్ డీలర్ల సమక్షంలో ఈ స్మార్ట్ డిజిటల్ రైస్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

- కలిసికట్టుగా తెలుగుభాషను కాపాడుకుందాం
- డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వాడుక భాషలోనే పుస్తకాలు ఉండాలని వ్యవహారిక భాష కోసం ఉద్యమం చేసిన మహనీయుడు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించిన తెలుగు శాఖాధిపతి తేజేశ్వరరావును అభినందించారు. కలసికట్టుగా తెలుగు భాషను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో జన్మించిన గిడుగు పిడుగేనని తెలిపారు. కరడుగట్టిన గ్రాంథికవాదులకు ఎదురెళ్లి చేసిన వ్యవహారిక భాషా ఉద్యమాన్ని, ఆ ఉద్యమంలో ఎదుర్కొన్న సమస్యలను, చివరికి విజయం సాధించిన తీరును వివరించారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, విద్యార్థులు పాటించ వలసిన నియమాలు తెలిపారు. తెలుగు సాహిత్య మాధుర్యాన్ని పద్య సొగసులను వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖ నం, వార్తా పఠనం, వ్యాసరచన పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు శాఖ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎన్. మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్,గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నేరం - న్యాయమూర్తి రెడ్డి ప్రసన్న



**అనపర్తి, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అనపర్తి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి రెడ్డి ప్రసన్న అన్నారు. అనపర్తి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టవచ్చున్నారు . బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులపై, క్రతువు నిర్వహిస్తున్న అర్చకులపై, వివాహానికి హాజరైన బంధువులపై కూడా కేసులు నమోదవుతాయన్నారు. బాల్య వివాహం చేసిన, చేసుకున్న, ప్రోత్సహించిన రెండేళ్ల జైలు శిక్ష , లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీను నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి , న్యాయవాదులు రమణ మూర్తి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## కానూరు హైస్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, కోలా సీతయ్య నాయుడు, బూరుగుపల్లి రాజు ముందుగా గిడుగు వెంకట రామమూర్తి మరియు ధ్యాన్చంద్ గార్ల చిత్రపటాలకు పూలమాల అలంకరించి నివాళులర్పించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు ఉపాధ్యాయులు వెన్నపు రవికుమార్ శ్రీదేవి, వీరలక్ష్మి వివరించారు గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషకు చేసిన కృషిని ఔనత్యాన్ని వారు బాలలకు వివరించారు.

మన మాతృభాషను పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాటలతో పాటు నృత్య కార్యక్రమాలతో విద్యార్థినిలు అందరినీ అలరించారు. వివిధ పోటీలను నిర్వహించగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం అతిథుల చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్ర మంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నేతల విజయకుమార్ స్టాఫ్ సెక్రటరీ సుభాకర్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో ఇటీవలి పరిణామాలపై 2వ అంతర్జాతీయ సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ సిస్టమ్స్‌లో ఇటీవలి పరిణామాలపై 2వ అంతర్జాతీయ సదస్సును ప్రారంభించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా,ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆగస్టు 29-30, 2025న హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరిగే రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ రంగంలో ఉద్భవిస్తున్న ఆవిష్కరణలను చర్చించడానికి ప్రపంచ పండితులు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులను ఒకే వేదికపై కలుస్తారని తెలిపారు. ప్రారంభోత్సవ వేడుకలు డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డిబీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎం. బి. శ్రీనివాస్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా, ఎన్.ఐ.టి వరంగల్‌లో ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ సౌరభ్ రాయ్, ప్రో-వైస్ ఛాన్సలర్ (విద్యా శాస్త్రం) డాక్టర్ ఎస్. రమాశ్రీ, ప్రో-వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ & సైన్సెస్) డాక్టర్ ఎ. రమేష్, డాక్టర్ జి. సురేష్ రిజిస్ట్రార్, ఈ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ జి. శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్‌బీ అధ్యాపకులు, పాల్గొన్నారు. ఖూూలోని కొలరాడో స్టేట్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ సుదీప్ పస్రిచా, ముఖ్యోపన్యాసం చేస్తూ, "ఇల్యూమినేటింగ్ ఇంటెలిజెన్స్: సస్టైనబుల్ లైట్-బేస్డ్ కంప్యూటింగ్ ఫర్ ది ఓూ× ఎరా" అనే అంశంపై ప్రసంగించారు. ఆయన ఉపన్యాసం శక్తి-సమర్థవంతమైన ఓూ× హార్డ్‌వేర్ అవసరం మరియు స్థిరమైన కంప్యూటింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఫోటోనిక్ టెక్నాలజీల పరివర్తన సామర్థ్యంపై దృష్టి సారించింది. ముఖ్య అతిథి డాక్టర్ సౌరభ్ రాయ్, క్వాంటం మెకానిక్స్ మరియు ఫోటోనిక్స్‌తో సహా భౌతిక శాస్త్ర ప్రాథమిక సూత్రాలు కృత్రిమ మేధస్సు మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలలో ఆధునిక పరిణామానికి అనుసంధానించే అంతర్దృష్టి తో కూడిన ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్థిరమైన మరియు తెలివైన సాంకేతికతల ద్వారా ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సహకార పరిశోధన మరియు అంతర్-విభాగం ఆవిష్కరణల పాత్ర ప్రముఖులు నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ పాల్గొనేవారి నుండి ప్రెజెంటేషన్, ప్యానెల్ చర్చలు మరియు పరిశోధన ఉంటాయని సాంకేతిక భవిష్యత్తును రూపొందించడంలో భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ వ్యవస్థల మధ్య సినర్జీని విశదీకరించి విపులీకరించడం జరుగుతుందని తెలిపారు.

# హార్వెస్ట్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తెలుగు వ్యవహారిక భాషా పితామహులు గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని పిఠాపురం హార్వెస్ట్ ది కాన్సెప్ట్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు వి. సత్యానంద రెడ్డి, పి. సత్యమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. అనిల్ రవీంద్రలు మాట్లాడుతూ తల్లిబడిలో నేర్చుకున్న భాషలోనే విద్య, భావ వ్యక్తీకరణ, సమాచార సేకరణ, ప్రసార మాధ్యమాలు మాతృభాషలోనే ఉంటే మంచిదన్నారు. ఆ దిశగా వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపి తెలుగు బాషను నింగి అంత ఎత్తు తీసుకు వెళ్ళిన పితామహులు గిడుగు అని అన్నారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, వ్యాస రచన, పద్యాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో ఎమ్మెల్యే గ్రీవెన్స్



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ చేపట్టినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు కోరుతూ ప్రజలు దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ పోటీ




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ అండ్ డి (పరిశోధన మరియు అభివృద్ధి) విభాగంవారు శుక్రవారం క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ పోటీ నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ చొరవలో భాగంగా, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల కళాశాలలోని అన్ని బి.టెక్ విద్యార్థుల కోసం అంతర్గత హ్యాకథాన్ పోటీని నిర్వహించారని తెలిపారు. ఈ వినూత్న మరియు పోటీ కార్యక్రమంలో మొత్తం 137 ఉత్సాహభరితమైన జట్లు పాల్గొన్నాయి. వారి సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను ప్రదర్శించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ తెలియజేసారు. బహుళ రౌండ్ల మూల్యాంకనం తర్వాత, 5 జట్లను షార్ట్‌లిస్ట్ చేశారు మరియు వారి నుండి, ఎస్.ఆర్.కె .ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించే రాబోయే హ్యాకథాన్‌లో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలకు ప్రాతినిధ్యం వహించడానికి రెండు అత్యుత్తమ జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆవిష్కరణ స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, సాంకేతికత ద్వారా వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కారాన్ని అన్వేషించడానికి వారికి ఒక వేదికను అందించింది. ఎంపిక చేసిన జట్లను యాజమాన్యం మరియు అధ్యాపకులు అభినందించారు మరియు పోటీ యొక్క తదుపరి స్థాయికి వారి శుభాకాంక్షలు తెలిపారు. మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎం.వి.హర నాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరెక్టర్ అకాడెమిక్స్ డాక్టర్ కె. సత్య నారాయణ, డీన్ సి.డి.సి డాఎ రాధికామణి, వివిధ విభాగాది పతులు, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ డా పి.వినోద్ కుమార్ నాయుడు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వి.అనంతలక్ష్మి, విద్యార్థి సమన్వయకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన పోతుల మోహన్రావు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ ను మండల అభివృద్ధి అధికారి కర్రీ చంద్రరావు, గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ తో కలిసి సందర్శించిన గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావుతో హైస్కూలులో గత ప్రభుత్వంలో నాడు నేడు కార్యక్రమంలో పూర్తి చేయకుండా అసంపూర్ణంగా ఉన్న అదనపు తరగతి గదులను సందర్శించి వాటికి పెయింట్లు టైల్స్ డోర్స్ ఏర్పాటు చేయవలసిందిగా హైస్కూల్ హెచ్‌ఎం రామకృష్ణ, హైస్కూల్ కమిటీ చైర్మన్ పైల వెంకటరమణ పిల్లలకు గదులు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నారని త్వరితగతిని అసంపూర్ణంగా మిగిలియున్న ఆ తరగతి గదులను పూర్తి చేయవలసిందిగా కోరారు . ఈ సందర్భంగా పోతుల మోహనరావు పిల్లలతో ముచ్చటించి చాలా విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, పైల రమణ, హెడ్మాస్టర్ రామకృష్ణ, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గృహాలు త్వరితిగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి

**- ఎంపీడీవో చంద్రరావు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గృహ నిర్మాణాల లబ్ధిదారులు త్వరితీగతిన నిర్మాణాల పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో కె చంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మురారి సచివాలయంలో రివ్యూ మీటింగ్ మరియు మోటివేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహప్రవేశాలు సెప్టెంబర్ నెలలో చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క హౌసింగ్ లబ్ధిదారులు సెప్టెంబర్ నాటికి గృహాలు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి గృహాలు పూర్తి చేయని యెడల హౌసింగ్ లోన్లు అన్ని క్యాన్సిల్ చేయబడతాయని లబ్ధిదారుల నీ హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మురారి పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆదిత్య కాలేజీ అఫ్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన తెలుగు భాషా దినోత్సవం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య కాలేజీ అఫ్ ఫార్మసీ నందు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కె.రవిశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు అందుకే ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవాన్ని ఆయన పుట్టినరోజు జరుపుకుంటామని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పద్య పఠనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది డాక్టర్ బి.ఎన్.బి వైదేహి, డాక్టర్ ఎన్.దివ్య లైబ్రరీ ఇంచార్జి డాక్టర్ జి.వేద ప్రియ, విన్నీ తెరిసా, గ్రంథాలయ అధికారి వి.వి.సత్యనారాయణ, లీలావతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# 'ఆదిత్య'లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం







**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రభాష అయిన తెలుగు యొక్క గొప్పతనం, తెలుగు భాషను నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం తెలుపు మొదటి సంవత్సరం విద్యార్థినులంతా తెలుగును పాఠ్యాంశంగా ఎంచుకున్నారు. కాబట్టి ఇష్టపడి చదివి మంచిమార్కులు తెచ్చుకోవాలని ఆశించారు. "దేశభాషలందు తెలుగు లెస్స"లని శ్రీ కృష్ణదేవరాయులు అన్నారని, తెలుగు గొప్పదనం గురించి పొగిడారు. భాష ద్వారా జీవన గమ్యాన్ని నేర్చుకోవచ్చుని, తెలుగు భాష జీవనోపాధిగా కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంత తెలుగు పండితులు, కవి, నాటక నటుడు తంత్రివహి శ్రీరామమూర్తి మాట్లాడుతూ వాడుక బాషలోనే పుస్తకాలు ఉండాలని వ్యవహారిక భాష కోసం ఉద్యమం చేసిన మహానీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. తెలుగు భాష పుట్టుపూర్వత్తరాలు గురించి, తెలుగు భాష అభివృద్ధి గురించి పద్యాల రూపంలో విద్యార్థినులకు చక్కగా వివరించారు. విద్యార్థినులందరూ తెలుగు పద్యాల ద్వారా తెలుగు భాష గురించి కృషి చేయాలని అందరికి పద్యాలు రావాలని భవిష్యత్తుల తరాలకి తెలుగు గొప్పతనం తెలియపరచాలని ప్రోత్సహించారు. ఆయన ప్రసంగంతో ఛలోక్తులతో విద్యార్థినులను అకట్టుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం యొక్క గొప్పతనం మరియు భాష పట్ల శ్రద్ధాభక్తులు కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం, ప్రశ్నవినోదము మొ॥ పోటీలు నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల తెలుగు ఆధ్యాపకురాలు సి.హెచ్. దివ్యభారతి, హిందీ అధ్యాపకులు ఆనందరావు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# పూతరేకులు తయారీలో విప్లవాత్మక మార్పులు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుని మహిళలు మరింతగా రాణించాలని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై మహిళలకు వర్క్ షాప్ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తులు సాధించడం, నాణ్యమైన సేవలు అందించడంలో అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు దోహదపడతాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, డిఆర్‌డిఏ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ మహిళలకు ఆహార ఉత్పత్తుల తయారిలో మహిళలకు అధునాతన సాంకేతిక పద్ధతులు వినియోగంపై అవగాహన కల్పించారు. సాంకేతిక విప్లవంలో భాగంగా నూతన పద్ధతిలో ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా పూతరేకులు తయారీ విధానంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు డిఆర్డిఏ అధికారుల సమన్వయంతో నిర్వహించిన వర్క్ షాప్‌లో ఏపిఎం గంగాధర్, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ బొజ్జ ప్రవీణ్ కుమార్, ఫుడ్ ప్రాసెసింగ్ జోనల్ మేనేజర్ మారుతి, ర్యాలీ బ్యాంక్ మేనేజర్ వెంకట నరసింహ, ఫుడ్ ప్రాసెసింగ్ డిఆర్పీలు ఈశ్వర్, రమ్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**– కనీస వేతనం 21 వేలు ఇవ్వాలి – సీఐటీయూ**




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు గ్రామపంచాయతీ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ ఐదు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలని, 551 జీవో అమలు చేసి గుర్తింపు కార్డులు,పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు,గ్రీన్ అంబాసిడర్లు ఉన్నారని, ఒకే రకమైన పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా 21 వేలు సమానంగా వీరికి వేతనాల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇచ్చే వేతనాలు కూడా హెచ్చుతగ్గులు ఉన్నాయని, కొంతమందికి 6 వేలు నుండి 12 వేల వరకు వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఒకే రకమైన వేతనాల చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం గా ఉన్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతూ కుటుంబ పోషణ కష్టంగా మారిన నేపథ్యంలో ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వాలు మరిచిపోతున్నాయని అన్నారు. అతి తక్కువ వేతనాలతో కూడిన వర్కర్లకు నెలలు తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మండల కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేందుకు వర్కర్ల శ్రమ పెట్టాలి, కానీ కార్మికులు పొట్ట నింపుకునేందుకు అవసరమైన వేతనాల చెల్లింపులో మాత్రం అధికారుల నిర్లక్ష్యం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి, కనీస వేతనాలు 21వేలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, కోర్టు తీర్పులు, 551 జీవో ని అమలు చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి గంగరాజుకు అందించారు. వేతనాలు త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగతా డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు సీసం సురేష్, ముట్టం రాజయ్య, కారం నాగేష్, పంచాయతీ కార్మికులు రాజమ్మ, రాములమ్మ, శారద, వెంకమ్మ, దుర్గ, మూర్తి, నాగరాజు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలకు సెంట్రల్ బ్యాంక్ ప్రోత్సాహం

**– సెంట్రల్ బ్యాంక్ డిజిఎం వై.శ్యామలాదేవి**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వర్తక వ్యాపార, పారిశ్రామిక వేత్తలకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహం ఇస్తుందని డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.శ్యామలాదేవి తెలిపారు. స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్‌లో పిఠాపురం సెంట్రల్ బ్యాంక్ శాఖ కస్టమర్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ క్రెడిట్ ఆఫీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.శ్యామలా దేవి, రీజినల్ మేనేజర్ ఏవి. రమణమూర్తి ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా శ్యామలాదేవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4,552 బ్రాంచులు, వాటిలో 65% రూరల్ ప్రాంతాల్లో ఉన్నాయని, 33,000 మంది సిబ్బంది ఖాతాదారులకు సేవలందిస్తున్నారన్నారు. రీజినల్ మేనేజర్ ఏవి రమణమూర్తి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పథకం ద్వారా చిన్న తరహా వ్యాపారులకు రుణాలు ఇస్తున్నామని, 40 బ్రాంచులు ప్రాంతీయ పరిధిలో పనిచేస్తున్నాయని, త్వరలో మరిన్ని బ్రాంచులు ప్రారంభిస్తారని తెలిపారు.. అనంతరం ఆర్థిక లావాదేవీలు స్కీములు తదితర అంశాలపై పవర్ ప్రెజెంటేషన్‌లో ఖాతాదారులకు వివరించారు. నిబంధనల మేరకు గృహ, వ్యాపార, వర్తక, ఎడ్యుకేషన్, ఋణాలతో పాటు డ్వాక్రా మహిళలకు, సన్న చిన్న కారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సాయి సుధా, సిబ్బంది, సునందని, గాయత్రి, బాబా, పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, వర్తకులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం ఏర్పాటు దర్శించుకుంటున్న టిడిపి నేతలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** విఘ్నాలను తొలగించి, ఐశ్వర్యం, ఆనందం, సంతోషం ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌభాగ్యం విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మనవడు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తనయుడు అనీష్ నెహ్రూ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కేఎల్ఎం షాపింగ్ మాల్ పక్కన లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి మహోత్సవాలకు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి తో కలిసి పలువురు టిడిపి నేతలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బోదిరెడ్ల సుబ్బారావు, జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొడ్డేటి సుమన్, కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన డిప్యూటీ సీఈఓ రామ్‌గోపాల్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లిలో శుక్రవారం డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ నందు జరుగుతున్న డోర్ టు డోర్ తడి చెత్త పొడి చెత్త సేకరణ రోజువారి పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా తనిఖీ నిమిత్తం సీఈఓ రామ్ గోపాల్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ తనిఖీలో భాగంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును పరిశీలించి వాటి నిర్వహణ తెలుసుకొని అక్కడ ఉన్న వెంకన్న అనే కార్మికులను అభినందించారు రకరకాల పూల మొక్కలు కూర కాయల మొక్కలు పండించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే చందర్రావు పంచాయతీ కార్యదర్శులు ఫణీంద్ర కుమార్, టీవీఎస్ రామనాథ మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 'ఆదిత్య'లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం







**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడాదినోత్సవంగా ప్రతి ఏడాది ఆగష్టు 29వ తేదిన జరుపుకుంటామని చెప్పారు. విద్యార్థులంతా క్రీడలలో పాల్గోనడం వలన మానసిక, శారీరక ఉత్సాహం కలుగుతుందని, ప్రతిరోజు క్రీడాలతో పాల్గోనటం ద్వారా దినచర్యను ఉల్లాసంగా పూర్తిచేస్తారని తెలిపారు. భారత క్రీడారంగంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన వారికి ఇచ్చే పురస్కరాన్ని క్రీడారంగంలో రాజీవ్‌ఖేల్ రత్న అవార్డును 2021లో ధ్యాన్‌చంద్ ఖేల్ రత్నగా కేంద్రప్రభుత్వం మార్చింది అని తెలియజేశారు. ఈ రోజును ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు పోటీలను నిర్వహించి ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జీవిత విశేషాలను మరియు ఆయన క్రీడా నైపుణ్యాన్ని విద్యార్థులకు, క్రీడాకారులకు వివరించి ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజేతలైన విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చదరంగ పోటీలలో ప్రథమ బహుమతి పి.వైష్ణవి దేవి; ద్వితీయ బహుమతి కె.జయశ్రీ; తృతీయ బహుమతి యమ్.వేద సహస్ర, మరియు క్యారమ్స్ పోటిలలో ప్రథమ బహుమతి పి.దేవి ప్రసన్న; ద్వితీయ బహుమతి కె.జయశ్రీ; తృతీయ బహుమతి బి.దుర్గా శ్రావ్య అందుకున్నారు. ఈ సందర్భంగా మన దేశం తరపున పోటీలలో పాల్గొని మన జాతి గౌరవాన్ని నిలుపుతున్న ఎందరో భారతీయ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ హాకీలో ఎంతో ప్రతిభ కనపరిచారని తెలిపారు. అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని క్రీడాలలో పాల్గోనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**చింతూరు, మేజర్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.క.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1905 ఆగష్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరుగుతు ందన్నారు. భారతదేశానికి హాకీలో స్వర్ణ యుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 సం.లలో ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని వరుసగా మూడు బంగారు పతకాలు సాధించి క్రీడాభివృద్ధి కృషి చేసిన గొప్ప క్రీడాకారుడన్నారు. క్రీడలు వలన ఆరోగ్యం, దేహదారుఢ్యంతో పాటు ఐక్యతా భావం పెంపొందుతుందన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఆర్.మౌనిక మాట్లాడుతూ భారతదేశంలో హాకీ క్రీడాకారుడు గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి ధ్యాన్‌చంద్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు, యస్.అప్ప నమ్మ, కె.శకుంతల, జి.హరితి, కె.శైలజ, యం.నాగ మోహనరావు, జి.సాయి కుమార్, బి.శ్రీనివాసరావు, యన్.ఆనంద్, పి.మోనిక, విద్యార్థినీవిద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవంతినగర్‌లో అంబరాన్నంటిన చవితి సందడి

- **విగ్రహ దాత మోదేపల్లి చెల్లారామ్ దంపతులకు మేళతాళాలతో స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ**
- **మహా లడ్డుతో గణపతి మండపానికి విచ్చేసిన పితాని శ్రీనివాస్**
- **దంపతులకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ**
- **ప్రతిరోజు మహిళలు కుంకుమ పూజలు, భక్తి పాటలతో మార్మోగుతున్న కాలనీ**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** తిమ్మాపురం గ్రామపంచాయితీ అవంతి నగర్‌లో అవంతి నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఈనెల 27వ తేదీ బుధవారం వినాయక చవితి నుండి సెప్టెంబర్ 4 గురువారం వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. చవితి రోజున విగ్రహ దాత మోదేపల్లి చల్లారామ్, వారి సతీమణి క్రాంతి దంపతులను ఉత్సవ కమిటీ మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో వారి ఇంటి నుండి గణపతి మండపం వరకు ఘన స్వాగతం పలికారు. అలాగే 45 కేజీల మహా లడ్డు దాత పంతం రమణి ఇచ్చిన స్వామివారి కానుకను పితాని శ్రీనివాస్ దంపతులు వారి ఇంటి నుండి మండపం వరకు తలపై పెట్టుకుని తీసుకురాగా వారిని మంగళ వాయిద్యాలతో ఉత్సవ కమిటీ స్వాగతం పలికింది. ప్రతిరోజు స్వామివారికి నైవేద్యంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున గణపతిని దర్శించుకుని కుంకుమ పూజలతో భక్తి పాటలతో కాలనీ మార్మోగిపోతుంది. తొమ్మిది రోజులు పాటు భజన గీతాలు, కాలనీ మహిళల ఆధ్యాత్మిక కార్యక్రమాలు, కోలాటం, సరస్వతి దేవి పూజ, అఖండ దీపారాధన, తోలుబొమ్మలాట, ముగ్గులపోటీలు, ఇలా ఎన్నెన్నో సంస్కృతి కార్యక్రమాలతో చవితి సందడి అంబరాన్నంటినట్లు జరుగుచున్నాయి. గత రెండు సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా అవంతి నగర్ కాలనీలోని పెద్దలు, వెల్ఫేర్ అసోసియేషన్, ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ గణపతి నవరాత్రులు దాతల సహకారంతో చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుతున్నాయి. సనాతన ధర్మాన్ని, హైందవ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా అవంతి నగర్ గణపతి నవరాత్రుల ఏర్పాట్లు శభాష్ అనిపిస్తున్నాయి.

## అమ్మ భగవాన్‌తో మహిళలకు అనుబంధం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అమ్మ భగవాన్‌తో మహిళలకు అనుబంధం ఏర్పడుతుందని శ్రీ సర్వదేవా పరంజ్యోతి ఆలయ కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్ ప్రసాద్, దేశంశెట్టి భువనేశ్వరి దేవి పేర్కొన్నారు. మహిళలు దేశవ్యాప్తంగా శక్తివంతులుగా తయారయ్యే విధంగా శ్రీ పరమ జ్యోతి స్త్రీశక్తి వరం కార్యక్రమం ఉపయోగపడుతుందనిని శ్రీ సర్వదేవా పరంజ్యోతి ఆలయ కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాస్ ప్రసాద్, దేశం శెట్టి భువనేశ్వరి దేవి పేర్కొన్నారు. కాకినాడ కాపు కళ్యాణ మండపంలో శ్రీ పరంజ్యోతి శ్రీ శక్తి వరం ఆధ్యాత్మిక శిక్షణ తరగతులలో అమ్మ భగవాన్ శిష్యురాలు సౌజన్య దాసాజీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటిప్రాథమిక ప్రపంచంలో మహిళ పాత్ర ఎంతో ప్రధానమైనదన్నారు. తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటే భారీగా బాగోగులు చూస్తూ కుటుంబ భారాన్ని మోయడం జరుగుతు oదన్నారు. మహిళల్లో ఉన్న శక్తిని మేలుకొలుపునకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సర్వదేవా పరంజ్యోతి ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల నాగేశ్వరరావు, ఆర్.వి.ఎస్. వెంగళరావు, ఎం శ్రీనివాస్ ప్రసాద్, పి.చిరంజీవి, వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అందరూ ఉద్యోగులకు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. విజయవాడలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం (31/2017) ద్వితీయ మహాసభలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు (31/2017), సంఘం నాయకులు కలిసి ఉద్యోగుల ప్రధాన సమస్యలైన ట్రెజరీ ద్వారా జీతాలు, పెన్షన్లు చెల్లింపు, పదోన్నతులు, గ్రంథాలయ పనివేళల మార్పు తదితర సమస్యలపై విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జివిఆర్ఎస్ హెచ్.కె. వర్మ, ప్రధాన కార్యదర్శి డొక్కా రాజు, అసోసియేట్ అధ్యక్షుడు రేపాక వెంకటరాము, ఉపాధ్యక్షులు కె.కిషోర్, ప్రచార కార్యదర్శి ములంపాక శ్రీనివాస రావు, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం తెలుగు అధ్యాపకులు కళింకోట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు, తెలుగు అధ్యాపకులు కళింకోట కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు. గిడుగు శ్రీరామ్మూర్తి తెలుగు జాతికి గొడుగు వంటి వారిని పేర్కొన్నారు. తెలుగు ప్రజలంతా తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కోలో అవినీతి లీలలు..!





- ప్రతీ పనిలోనూ మామూళ్లు దండుకుంటున్న లైన్‌మేన్లు
- ఏఈలదీ అదే తీరు..
- అక్రమమని తెలిసినా దర్జాగా విద్యుత్తు కనెక్షన్లు..
- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అధికారులు..

**అమలాపురం మేజర్ న్యూస్ :** ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది.. లైన్‌మేన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మాముళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారు. అనధికార లేఅవుట్లు నుంచి అక్రమ ఆక్వా చెరువుల వరకు కాదేదీ అనర్హం అన్నచందంగా చెలరేగిపోతున్నారు. ప్రభుత్వ నిభందనలు ఇది అక్రమమని తెలిసినా కూడా అవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ అవినీతిలో మునిగి తేలుతూ అక్రమ మార్గంలో జేబులు నింపుకుంటున్నారు. వీరి పరిస్థితి ఇలా ఉంటే ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు నుంచి విద్యుత్తు కొత్త లైన్లు ఏర్పాటు వరకు వారి స్థాయిలో డిమాండ్ చేస్తున్న కొందరు ఏఈలు వసూళ్లకు పాల్పడుతుండగా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండగా క్షేత్రస్థాయిలో వీరి అవినీతికి అడ్డు అదుపులేకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.. అనధికార లేఅవుట్‌కు ట్రాన్స్‌ఫార్మర్ వేసి..ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓ అనధికార లేఅవుట్‌లో దేవదాసు రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లేఅవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు. అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు. ఇలా బయటపడిన కేసులు చాలా తక్కువ కాగా బయటపడనివి ఎన్నో ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ లేఅవుట్లు దగ్గర, ఆక్వాచెరువుల వద్ద అనధికార విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేస్తూ అడ్డగోలుగా దుండుకుంటున్నారని పలువురు మండిపడుతున్నారు..

**ట్రాన్స్‌కోలో లంచావతరాలు..** అనధికార లేఅవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లుతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పై అనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతనికి మెమో జారిచేసారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం, ఓడలరేవు గ్రామాల్లోని తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. ప్రస్తుతం కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడని పలువురు ఆరోపిస్తున్నారు.

**అన్నిచోట్ల ఇదే తీరు..**అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అల్లవరం మండలంలో ట్రాన్స్‌కో ఏఈపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో అనేక కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అడ్డదారుల్లో వేయించి భారీగా ముడుపులు తీసుకున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చివరకు ట్రీకటింగ్ విషయంలోనూ స్థానిక రైతుల నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేశాడని పలువురు చెబుతున్నారు. మండలంలో విద్యుత్తు సంబందిత ఏ సమస్యపైనా సరిగ్గా స్పందించని సదరు ఏఈ అవినీతిలో మాత్రం బాగా స్పందిస్తున్నారంటూ ఇతనిపై మండలంలో అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# వర్షపు నీటిని నిల్వ చేసి సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయానికి,తాగునీటి అవసరాలకు సమృద్ధిగా నియోగించుకోవాలి**

**- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్:** మానవ మనుగడలో నీటి సంరక్షణఎంతో ప్రాధాన్యత సంతరించు కుందని, వర్షపునీటిని నిల్వచేసి, వ్యవసాయానికి, తాగునీటి అవస రాలకు సమృద్ధిగా నియోగిం చుకోవాలని ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని జిల్లా కలెక్టర్‌ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానికకలెక్టరేట్ నందు జలవనరులు, భూగర్భ జలశాఖ, గ్రామీణ నీటి సరఫరా పారిశు ద్ధ్య విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి జలసంరక్షణ,మైనర్ ఇరిగేషన్ చెరువులు మరమ్మతులు పూడికతీతలు, పునరు ద్ధరణ. చెరువుల పునరుద్ధరణ ద్వారా ప్రస్తుతం పొందుతున్న లబ్ధికి అదనపు లబ్దిచేకూరే దిశగా కార్యాచరణ రూపకల్పన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నవీణీకరణ కొరకు వారం రోజుల్లో 29పనులకుగాను ప్రతిపాదనలు రూపొందిం చాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య విభాగం ఆధీనంలో ఉన్న 17 త్రాగు నీటి నిల్వ చెరువుల అభివృద్ధి ద్వారా అదనంగా లబ్ధిచేకూరేవిధంగా ప్రతిపాదనలు రూపకల్పన చేయాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి నట్లు గుర్తించిన 4 గ్రామాలలో భూగర్భ జలాల పెంపు (రీఛార్జ్)కు ప్రతిపాదనల రూపొందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధా న్యత అంశాలలో వర్షపు నీటి సంరక్షణ అంశం ఒకటని తెలుపుతూ సరైన నిర్వ హణ లేకపోతే, ట్యాంకులు పూడికతో నిండిపోయి, వాటి నీటి నిలువ సామర్థ్యం తగ్గిపో తుందన్నారు మైనర్ ఇరిగేషన్ చెరువుల నిర్వహణలో అధికారులు కీలక భూమిక పోషించి నీటి వినియోగాన్ని గరిష్టతరం చేయాలని ఆదేశించారు. చెరువు అడుగున పేరుకు పోయిన మట్టి, ఇసుక, ఇతర వ్యర్థాలను తొలగిస్తూ నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతూ అదనపు లబ్దిని చేకూర్చాలన్నారు. పూడిక మట్టిని వ్యవసాయ భూములకు ఎరువుగా లేదా గట్టు బలోపేతానికి ఉపయోగించాలన్నారు. ఈ యొక్క మట్టి భూసారాన్ని పెంచు తుందన్నారు. చుట్టూ ఉన్న గట్టు బలహీనపడటం లేదా పగుళ్లు ఏర్పడటం సర్వ సాధారణమన్నారు. నీటి లీకేజీని నివారించడానికి, బండ్‌ను పటిష్టం చేయాలన్నారు.

నీటిని పంటలకు విడుదల చేయడానికి ఉపయోగించే తూములు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలన్నారు. వీటి ద్వారానీటిప్రవాహాన్ని నియంత్రించవచ్చున న్నారు. చెరువులోకి నీటిని తీసు కొచ్చే కాలువలు పూడికతో మూసుకుపోవడం లేదా చెత్త పేరుకుపోవడం వాటిని శుభ్రం చేయడం వల్ల చెరువులోకి నీరు సజావుగా చేరడానికి సహాయపడుతుందన్నారు. చెరువుల పరిధిలో ఉన్న ఆక్రమ ణలను తొలగించి నరేగా అనుసంధా నంతో కూడా ట్యాంకుల పూడిక తీత, మరమ్మత్తు పనులు చేపట్టడానికి అవకాశం ఉందన్నారు. అమృత్ సరోవర్ పథకం చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు.ట్యాంకుల నిర్వహణలో స్థానిక ప్రజల, ముఖ్యంగా రైతుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని,నీటి వినియోగదారుల సంఘాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల నిర్వహణ అనేది ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ప్రజల ఉమ్మడి కృషి మీద ఆధారపడి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జలవరుల శాఖ ఎస్ఇ గోపీనాథ్, డిఇ వెంకటేశ్వరరావు, సిపిఓ మురళీ కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదక సంచాలకులు ఎస్.మధుసూదన్, పంచాయతీరాజ్ ఎస్ఇ పి.రామకృష్ణారెడ్డి, భూగర్భ జలశాఖ డిడి ఉమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ డివిజనల్ ఇంజనీర్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే పనుల రికార్డుల నవీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్వామిత్వ సర్వే పనులు పూర్తి చేయడం, ఆయా రికార్డులు సిద్ధం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం నాడు కలెక్టర్ నిడదవోలు మండలంలోని విజ్జేశ్వరం సచివాలయ కార్యాలయాన్ని సందర్శించి స్వామిత్వ సర్వే పురోగతి, రికార్డుల అప్డేషన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వామిత్వ సర్వే పనులు జరుగుతున్న సమయంలో అనుబంధ రికార్డులు సమాంతరంగా నవీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్వే ప్రకారం పనులు పూర్తి చేసిన తర్వాత సంబంధిత రికార్డులు కూడా ఖచ్చితంగా సరిచూడాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు. రికార్డుల నిర్వహణలో జవాబుదారీతనం కలిగి ఉండాలని, డిప్యూటీ ఎంపీడీవో (ఈవో–పీఆర్డీ), పంచాయతీ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వ యంతో వ్యవహరించాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో (ఈవో–పీఆర్డీ) నోడల్ అధికారి హొదాలో స్వామిత్వ సర్వే వ్యవస్థ సజావుగా సాగేలా చూడాలన్నారు. రెవెన్యూ – పంచాయతీ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశి ంచిన మార్గదర్శకాల ప్రకారం బాధ్యతల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాలని సూచించారు. స్వామిత్వ డేటా ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆన్లైన్‌లో నమోదు చేసిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి ఏ.స్లీవా రెడ్డి, నిడదవోలు తహసిల్దార్ బి. నాగరాజు నాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ అండ్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో మాతృభాషా దినోత్సవ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష కోవిదుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి విద్యార్థులు అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కవిత పోటీలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జాతీయ కవి సిహెచ్ సంసోన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సెక్రెటరీ నరసింహారావు, ప్రిన్సిపాల్ కే.మనోహర్, కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్, చోడే జాన్ పాల్, వెంకట్, శ్రీనివాస్, కే.శ్రావణ్ దిలీప్, డాక్టర్ కె.హేమా విజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలి

**- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ వారి ఆదేశాల మేరకు... పిఠాపురం రూరల్ ఎస్సై ఎస్. కె జానీ భాషా మరియు సిబ్బందితో కలిసి పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహ మండపాల వద్ద డ్రోన్ సహాయంతో విగ్రహాలను పర్యవేక్షించడం జరిగిందన్నారు. వినాయక విగ్రహ కమిటీ వారికి మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగిందని, క్యూఆర్ కోడ్, రాత్రివేళ మండపానికి రక్షణగా కమిటీ వారు ఉండే విధంగాను మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు, నిమజ్జనాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేయడ మైనదన్నారు.